విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆర్ఎస్ఆర్ కళాశాలలో ఇంటర్ యూనివర్సిటీ చెస్ పోటీలు







విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కడనూతలలోని రామిరెడ్డిసుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జేఎన్టీయూఏ అనంతపూర్ యూనివర్సిటీవారి ఆధ్వర్యంలో ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలను కేంద్రంగా చేసుకొని యూనివర్సిటీ పరిధిలోచెస్ పోటీలనువిద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈటోర్నమెంట్ యూనివర్సిటీఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి జోజి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని, యూనివర్సిటీ పరిధిలోని ఇంజనీరింగ్ కళా శాలలో చదువుతున్న 39 మందిబాలురు 17 మంది బాలికలు పోటీలలో పాల్గొన్నారన్నారు. ఈకార్యక్రమంవలన విద్యార్థిని విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యం, ఆలోచనశక్తిపెరగడంతోపాటు శారీరక దృఢత్వంమానసికఉల్లాసం వృద్ధిచెందుతుందనితెలిపారు. చెస్ పోటీలో పాల్గొన్న వారి ఫలితాలను https://chess-results.com.jntua అనే లింకుద్వారా తెలియజేస్తామన్నారు. పైకార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి ఆర్ వి రమణారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ఏ కిరణ్ కుమార్ శ్రీసుమన్ జనరల్ సెక్రటరీఆంధ్రప్రదేశ్ జూనియర్ ఆర్బిటర్స్ డాక్టర్ ఈ.మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, ప్రదీప్, దాదాపు పదిమంది చెస్ క్రీడలో నైపుణ్యం ఉన్న వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

విశాలంగా బ్యూరో నెల్లూరు : రామాయణం వంటి మహా గ్రంథాన్ని మనకు అందించిన వాల్మీకి మహర్షి చిరస్మరణీయులని, వీరి జీవితాన్ని ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న పేర్కొన్నారు. శనివారం నెల్లూరు నగరం దర్గామిట్టలోని అంబేద్కర్ భవన్లో బిసిసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, వాల్మీకి సంక్షేమ సంఘం ప్రతినిధులు, వివిధ బిసిసంఘాల ప్రతినిధులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి లవన్న మాట్లాడుతూ,రామాయణం వంటిమహాగ్రంథాన్ని మనకు అందించిన వాల్మీకి మహర్షి చిరస్మర ణీయుల న్నారు.మనం చేసే కార్యక్రమాలు, మనం సంపాదించిన సంపద మన భార్య, బిడ్డలకు చెందుతుందని,మనం చేసే పాపపుణ్యాలు మనమే అనుభవించాలన్న సత్యాన్ని గ్రహించిన వాల్మీకి మహనీయులయ్యారన్నారు కృషిచేస్తే మనుషులు ఋషు లౌతారు, మహాపురుషు లౌతారు అనేందుకు వీరి చరిత్ర చక్కని తార్కాణం అన్నారు.జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య మాట్లాడుతూ రామాయణాన్ని గుర్తించుకున్నంత కాలం వాల్మీకి చిరస్థాయిగా ప్రజల మనుస్సుల్లో నిలిచిపోతారన్నారు. వాల్మీకి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకటేశ్వర్లు,చల్లా వెంకట సుబ్బయ్య, వివిధ బిసి సంఘాల నాయకులు ఆదిశేషయ్య, కోటి సింగ్, వెంకటశేషయ్య,ఎం.నిర్మల,తదితరులు పాల్గొని వాల్మీకి చరిత్రను,అతని గొప్పదనాన్ని వివరిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ బిసి వెల్ఫేర్ అధికారి శివలీల,బిసిసంఘాల నాయకులుపాల్గొన్నారు.

చంద్రబాబును హత్య చేయాల్సిన అవసరం మా పార్టీకి లేదు : ప్రసన్న కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: చంద్రబాబును హత్య చేయాల్సిన అవసరం లేదంటూ కోవూరు శాసనసభ్యులు ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నగర పంచాయతీలోని షాదీ మంజల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్య చేయడానికి కోట్లు చేతులు మారుతున్నాయి.. నన్ను మీరే కాపాడాలి అని చెప్పి ఒక లెటర్ రాశాడు. నేను అడుగుతున్న చంద్రబాబునాయుడు మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని నిన్ను చంపాల్సిన అవసరం లేదు నీలాంటి వ్యక్తిని చంపాల్సిన అవసరం మాకు లేదన్నారు. ఏమనుకుంటున్నావు నువ్వు వ్యవస్థల్ని మేనేజ్ చేసి అరెస్టు కాకుండా జైలుకు వెళ్ళకుండా తప్పించుకుని తిరుగావన్నారు. జగన్మోహన్ రెడ్డికి, మా పార్టీకి సంబంధించినటువంటి ప్రజా ప్రతినిధులకి లేదన్నారు. నువ్వు గోదావరిలో నిర్లక్షణంగా నువ్వు ముఖ్యమంత్రిగా ఉండి 29 ప్రాణాలు బలి కొన్నావు. ఉమ్మడి రాష్ట్రంలో శాసనసభ సాక్షిగా రైతులు మీద కాల్పులు జరిపించి ముగ్గురిని పట్టణం పెట్టుకున్న మహిళలని కూడా చూడకుండా గుర్రాలతో తొక్కించి లాఠీలతో కొట్టిచ్చావు అదేవిధంగా మహానుభావుడు భగవంతునితో సమానం నమ్మి నీకు బిడ్డనిస్తే ఎన్టీరామారావు మీద చెప్పులు వేసి మానసిక హత్యకు గురిచేశారన్నారు. శ్రీనివాస్ అనే వ్యక్తి మీ ఇంట్లో 370 కోట్లు పెట్టాడు అన్ని విధాల ఎంక్వయిరీ చేసి ఎక్కడ దొరకాలను అక్కడ దొరికావు ఈరోజు జైల్లో ఉన్నావని విమర్శించారు. ముఖ్యమంత్రి పదవి నుంచి దించేసేటప్పుడు ఎన్టీ రామారావు కుమారులు కూతుర్లు అందరూ వైస్రాయ్ హెూటల్లో ఉన్నారు. ఎన్టీ రామారావుతో మేమున్నామన్నారు. చంద్రబాబు తప్పుడు సమాచారంతో తప్పించుకోవడానికి చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్పర్సన్ మోర్ల సుప్రజా మురళి బ్యాంక్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి జొన్నవాడ ఆలయ చైర్మన్ కొత్త లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు వైస్ చైర్ పర్సన్ లో కౌన్సిలర్లు కోఆప్షన్ మెంబర్లు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని ఐదవ వార్డు మరియు ఆరో వార్డు కాజా నగర్ షాదీ మంజిల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాల్గొన్న కోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యం ప్రజల వద్దకే తెచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందని తెలియజేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమాన్ని బట్టి ప్రజల ముంగిటకు వైద్యాన్ని తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో మెరుగుపరిచి పేదలందరికీ మెరుగైన వైద్యాన్ని అందించాలని నిర్ణయం తీసుకోవడం అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలన్నారు.ప్రజలలో చైతన్యం రావాలని ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళకుండా ప్రభుత్వ హాస్పిటల్‌లోనే వైద్య సదుపాయం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి, కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మార్వో సుధీర్ , ఎంపీడీవో పెంచల శ్యామ్ పవ్వేరు బ్యాంక్ చైర్మన్ ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి జొన్నవాడ ఆలయ చైర్మన్ పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు వైస్ చైర్మన్లు అల్లా బక్షు లలిత రెడ్డి, కౌన్సిలర్లు మల్లారెడ్డి యానాద్ రెడ్డి లక్ష్మీకాంతమ్మ అనంతమ్మ జయంతి శ్రీదేవి సత్య నారాయణ షకీలా బేగం, కో ఆప్షన్స్ సభ్యులు, అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు చెర్లో సతీష్ రెడ్డి మల్లారెడ్డి అల్లా బక్షు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కాలేజీలో అడ్మిషన్లలో వైఫల్యం.. కారకులపై చర్యకు డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సింహపురి యూనివర్సిటీ పరిధిలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో అడ్మిషన్ ల లో వైఫల్యం చెందడానికి కారకులైన వారి పై తగినచర్యలుతీసుకోవాలనివిద్యార్థి తల్లిదండ్రు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సింహపురి యూనివర్సిటీ పరిధిలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో అడ్మిషన్‌లలో వైఫల్యం చెందడానికి కారకులైన వారి పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని -సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని రద్దు చేయాలని జిల్లాలోని పేద మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజి ఏర్పాటు చేయలన్నారు..నెల్లూరు జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా శ్రీ విక్రమ సింహపురి యూనివర్సిటీ అధికారులు 2023-24 విద్యా సంవత్సరంలో యూనివర్సిటీ లోనే ఏఐసిటిఈ అనుమతితో 330 సీట్లతో సెల్ఫ్ ఫైనాన్స్ ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేశారు.ఏపీ ఎంసెట్ మొదటి కౌన్సిలింగ్ లో 69 మంది విద్యార్థులు రెండు గ్రూపులలో చేరెందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. రెండవ కౌన్సిలింగ్లో 60 మంది విద్యార్థులు వేరొక కళాశాలకు వెళ్లారు మిగిలిన 9 మంది విద్యార్థులతో ఇంజనీరింగ్ కళాశాలను నడపలేమని యూనివర్సిటీ అధికారులు చేతులెత్తేశారన్నారు.దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో అడ్మిషన్ల విషయంలో విఫలం అవ్వడానికి కారకులైన యూనివర్సిటీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పోలీసుల సంక్షేమం, ఆరోగ్యానికి ప్రాధాన్యత :ఎస్పీ

పోలీస్‌అమరవీరులదినోత్సవలోభాగంగామెగా మెడికల్, రక్తదానక్యాంపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పోలీసు సంక్షేమం లో భాగంగా ఉచిత మెగా మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని జిల్లా యస్.పి. డా.కె. తిరుమలేశ్వర రెడ్డి ప్రారంభించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ప్రముఖ వైద్య నిపుణులచే ఉచిత మెగా మెడికల్ క్యాంపును రక్తదాన శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఎస్పీ డాక్టర్ త్రిబుల్ ఈశ్వర్ రెడ్డి స్వయంగా రక్తదానం చేసి"రక్త దానం" ప్రాణ దానంతో సమానం అన్నారు.రక్త దానం విషయంలో అపోహలు వద్దు, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వలన ఇతరులకు ప్రాణదాతలు అవుతారన్నారు. రోడ్డు ప్రమాదాలు, ప్రాణాంతకరమైన వ్యాధులు,ఇతర ఆపద సమయాలలో రక్తందొరకక చాలా మంది మరణిస్తున్నారు.అటువంటి వారికి రక్తం ఇస్తే వారికి మరో జన్మ ఇచ్చినట్లేనని ఎస్పీ అన్నారు.జిల్లా వ్యాప్తంగా సుమారు 500 యూనిట్ ల రక్త సేకరణ జరిగిందిఈ కార్యక్రమంలోనిస్వార్థంగా రక్త దానం చేయడానికి ముందుకు వచ్చిన పోలీసు సిబ్బంది, అధికారులకు, యువకులకి, స్టూడెంట్స్‌కి జిల్లా పోలీస్ శాఖ తరపున అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం,సమాజం బాగుంటుందని పేర్కొన్నారు. ప్రముఖ వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహణ ఉచితంగా మందులు వితరణ జరి గింది. ఈ వైద్యశిభిరం జిల్లా యస్.పి.ఆధ్వర్యంలో పిఎంపి అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు శాఖవరపు.వేణుగోపాల్, సభ్యుల సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు పోలీస్ యూనిట్ హాస్పిటల్ డాక్టర్ సుజన్, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ పి.అశ్విన్ కుమార్, డాక్టర్ పి.చైతన్య కుమార్ రెడ్డి, డాక్టర్ వినీలా రెడ్డి, డాక్టర్ పి. శ్రీలత రెడ్డి, నాగేంద్ర కడప,డాక్టర్ బి.రాజేంద్ర రెడ్డి,పి. మాధవ్, కె.చిరంజీవి, కె. కల్యాణి, విద్య, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.4.5 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి : ఎంపి ఆదాల

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: మహిళా సాధికారతే లక్ష్యంగా, మహిళలకు ప్రథమ స్థానం కల్పించి వారి ఆర్థిక పురోభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోడ్పాటు అందిస్తున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నెల్లూరు రూరల్ నియోజక వర్గంలోని 19వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ గోమతి నగర్‌లో రూ.90 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆదాల మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మరో 2 కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు తమ ప్రభుత్వం ఈ డివిజన్ అభివృద్ధికి రూ.4.50 కోట్లు నిధులు మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం జరిగిందనితెలిపారు.సమాజంలో మహిళల సేవలను,వారి ప్రాధాన్యతను గుర్తించిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. అందుకే ప్రభుత్వంలో మహిళలను భాగస్వామ్యులు చేస్తూ వారికి ప్రథమ స్థానాన్ని ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వ్యాఖ్యానించారు. ప్రతి ఇంటిలో ఏదో ఒక సంక్షేమ పథకం ఫలాలు నేరుగా ఆ ఇంట్లోని మహిళల ఖాతాల్లోకి నగదు జమ కావడం జరిగిందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో తనకు, జిల్లాలో ఇతర నాయకులకు అండగా ఉండాలని ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, లక్ష్మీనారాయణ, క్లస్టర్ -1 అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, స్థానిక నాయకులు పచ్చ రవి, కొండేటి శివారెడ్డి, కొండేటి రఘురామిరెడ్డి, దేవి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, జల్లి కుమార్, అశోక్ రెడ్డి, , స్వర్ణ వెంకయ్య, యేసు నాయుడు, పాశం శ్రీనివాస్, వేలూరు శివ సునీల్ రెడ్డి, మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, మల్లు సుధాకర్ రెడ్డి, పాలకీర్తి రవికుమార్, పొట్లూరి జయవర్ధన్, జీవి ప్రసాద్, పాతపాటి పుల్లారెడ్డి, బోయిల్ల ఆదిరెడ్డి, అయిరెడ్డి సుబ్బారెడ్డి, షేక్ నవాబ్ జాన్, నీళ్ల సునీల్ యాదవ్, ఉడత మురళి యాదవ్, ఇసనాక సురేందర్ రెడ్డి, పిండి సురేష్, రొంపిచర్ల సుబ్బారెడ్డి, కొండేటి నరసింహారావు, ఇక్బాల్ , షేక్ ఖలీల్, నాయబ్ రసూల్, ఖాదర్ మస్తాన్ కార్పొరేషన్ సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ పై దాడి అమానుషం.. కావలిలో వరుస దాడులు దేనికి సంకేతం

దాడిచేసిన వారిని 24 గంటల్లో అరెస్ట్ చేయాలి.. అఖిలపక్ష నేతలు డిమాండ్

విశాలాంధ్ర - కావలి: ఆర్టీసీ డ్రైవర్ రాంసింగ్ పై దాడి అమానుష ఘటన అని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి దాడులు కావలిలో రోజు రోజుకు పెచ్చుమీరుతున్నా పోలీసులు స్పందించటం లేదని అఖిలపక్షం నేతలు బలిజేపల్లి వెంకటేశ్వర్లు (సిపిఐ), చింతాల వెంకట్రావు (కాంగ్రెస్), పసుపులేటి పెంచలయ్య (సిపియం), కరవది భాస్కర్ (సిపిఐ ఎంఎల్), పొబ్బా సాయి విఠల్ (జనసేన) ఆరోపించారు. శనివారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో వారు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కావలి పట్టణంలో గత నాలుగు సంవత్సరాలుగా పట్టపగలు మహిళలపైన, దగదర్తి పెట్రోల్ బంకులో పనిచేస్తున్న తేజ పైన, రైల్వే గేట్ మెన్ పైన, హారన్ కొట్టినందుకు కారు పైన, చివరికి విధినిర్వహణలో ఉన్న ఆర్టీసీ డ్రైవర్ పైన ఇన్ని దాడులు వరుసగా జరుగుతంటే పోలీసులకు కానీ, ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డికి ఇవి పట్టవా? అని ప్రశ్నించారు. అసలు సామాన్యులు పరిస్థితి ఏంటి? అని నిలదీశారు. ఇన్ని దాడులలో సగం పైగా వైసీపీ నేతలు దాడులకు తెగబడిన సంగతి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు. ఆఖరికి ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి నాకు ఏమి తెలియదు అన్నట్లు ఇలాంటి దాడులు సమాజంలో మంచిది కాదు, ఇలాంటి రౌడీ మూఖలను ఏరిపారేస్తామని, దీనికి పోలీసులే కారణమని పోలీసులపై నెపం నెట్టటం మంచిది కాదన్నారు. పోలీసులు ఈ ప్రభుత్వంలో ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజల తరుపున మాట్లాడిన నిరసన తెలిపినా వెంటనే నోటీసులు ఇవ్వటం, హౌస్ అరెస్ట్ లు చేయటం తెలిసినప్పుడు ఇలాంటి ఘటనలపై కూడా అంతే వేగంగా స్పందించాలన్నారు. ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన ఈ ఘటనలో నిందితులు పోలీసులందరికీ తెలుసన్నారు. కానీ వారిని అరెస్ట్ చేయటంలో మీన మేషాలు లెక్కించటం కరక్ట్ కాదన్నారు. విధినిర్వహణలో డ్రైవర్‌ను విచక్షణా రహితంగా దాడి చేసినా, పోలీసులు అటువంటి సెక్షన్లు పెట్టకపోవటం ఎవరికి కొమ్ముకాస్తున్నారో తెలపా లన్నారు. అలానే ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి గ్రావెల్ మాఫియా, క్రికెట్ బెట్టింగ్ ఆడేవాళ్ళు, నేరస్థులకు దగ్గరుండి సపోర్ట్ చేయటం ప్రజలందరూ చూస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ఇలాంటి నేతలను కూడా మీరు మీ కార్లలో తిప్పుకుంటుంటే దేనికి సంకేతమో చెప్పాల న్నారు. ఈ దాడి ఘటనలో గాయపడ్డ రాంసింగ్ కు అండగా ఉంటామని ఆర్టీసీ కార్మికులు చేసే ఉద్యమాలలో బాసటగా ఉంటాని అఖిలపక్ష నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కావలి నియోజకార్గ కార్యదర్శి కొప్పార్తి నాగరాజు, దర్గాబాబు (సిపిఐ), ఆజాం తదితరులు పాల్గొన్నారు.

వీధి రౌడీలకు అధికారపార్టీ నేతల వత్తాసు

- జనసేన నాయకుల మండిపాటు

విశాలాంధ్ర - కావలి: పట్టణంలో వైసిపి పాలనలో ఈ మధ్యకాలంలో సామాన్యులపై దాడులు ఎక్కువయ్యాయని జనసేన నాయకులు మండి పడ్డారు. శనివారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్ లో వారు మాట్లాడుతూ సామాన్యులపై దాడులు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని అన్నారు. ఒకటి కాదు రెండు కాదు ఇలా ఎన్నో మార్లు అధికార పార్టీకి చెందిన సపోర్టర్స్ చేతిలో దెబ్బలు తినడం కావలి నియోజకవర్గంలో ఆనవాయితీ గా మారిందన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి అయిన బస్ డ్రైవర్ తన విధుల్లో ఉండి బస్సు కు అడ్డుగా ఉందని హారన్ కొడితే ఆ బస్సు డ్రైవర్ ను వెంబడించి మరీ విచక్షణా రహితంగా 14 మంది వ్యక్తులు దాడి చేస్తున్న ఆ వీడియో దృశ్యాలను చూస్తుంటేనే వళ్ళు గగుర్పాటుకు గురవుతుందన్నారు. రెండు రోజులు అవుతున్నా నిందితులను పట్టుకోవడంలో పోలీసులు మీనమేషాలు వేస్తున్నారని వాపోయారు. బస్సు డ్రైవర్ కు న్యాయం చేసి దోషులను త్వరితగతిన పట్టుకుని కఠినమైన శిక్ష విధించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.. అలాగే బస్సు డ్రైవరు కు మద్దతుగా కావలి ప్రజలు జస్టిస్ ఫర్ బస్ డ్రైవర్ అనే హ్యాష్ టాగ్‌ను ఉపయోగించాలని, అప్పుడే ఇలాంటి ఘటనలు పునరావృతం కావని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, టౌన్ అధ్యక్షుడు పొబ్బా సాయి విఠల్, మన్నేపల్లి రిషికేష్, తిరుమలశెట్టి సుధీర్, బెల్లం కొండ వెంకటేశ్వర్లు, ఆళా శ్రీనాథ్, గట్టుపల్లి క్రిష్ణయ్య, బెల్లంకొండ మస్తాన్, షేక్ ఆజామ్, గద్దె నాగార్జున, పోకల వర్మ, పాల్గొన్నారు.

సోషల్ రిఫార్మర్స్ గౌరవ అధ్యక్షులుగా ప్రభాకర్ నాయుడు

విశాలాంధ్ర - కావలి : సోషల్ రిఫార్మర్స్ గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ ఎస్.ప్రభాకర్ నాయుడు ను నియమించారు. స్థానిక సోషల్ రిఫార్మర్స్ కార్యాలయంలో శనివారం కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఆమోదం ప్రకారం గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ యన్.ప్రభాకర్ నాయుడును నియమించారు. అదేవిధంగా లీగల్ అడ్వైజర్‌గా అడ్వకేట్ ఐ.సాయి ప్రసాద్ ను నియమించారు. నూతనంగా ఎన్నికైన వారిని కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని దుశ్శాలువాతో సత్కరించి కమిటీ లోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ఉండేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, ప్రజలను చైతన్య వంతులను చేసేందుకు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యావంతులు, పోలీసులతో అన్ని విధాలుగా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సాయి ప్రసాద్ మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న నేరాలు- ఘోరాలకు సంబంధించిన చట్టాలపై పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ నేరాలకు సంబంధించిన మహిళా చట్టాలు,సైబర్ క్రైమ్ తదితర చట్టాల్లోని అంశాలపై పోలీసులు, న్యాయవాదుల పాత్రపై క్షుణ్ణంగా అవగాహన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి సోషల్ రిఫార్మర్స్ కమిటీ సభ్యులు డాక్టర్ చేవూరు చిన్న, మొఘల్ సలీమ్ బేగ్, దిలీప్ కుమార్ రాయపాటి, షేక్ ఖాదర్ భీ, దామ మధుసూధన్ రావు, షేక్ రఫీ అహ్మద్, నందిపాటి రమేష్, సోమిశెట్టి బ్రహ్మయ్య, వినయ్ కుమార్ పాల్గొన్నారు.

ఈవీఎంల తనిఖీప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఎన్నికల ప్రక్రియ లో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు పూర్తి స్థాయిలో తనిఖీ చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ సంబంధిత అధికారులనుఆదేశించారు.స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఆవరణలో ఉన్న ఓటింగ్ యంత్రాల గోడాన్లో ఈవీఎంల పర్యవేక్షణ అధికారి , బెల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈవీఎంల తనిఖీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియలో వినియోగించే ఈవీఎంలు తనిఖీ పకడ్బందీగా , జాగ్రత్తగా చేయాలని సూచించారు. వచ్చే నెల 10వ తేదీ మాక్ పోల్డే గా ఎన్నికల కమిషన్ ప్రకటించి నందున ఆనాటికి ఈవీఎంల తనిఖీ పూర్తి చేయాలన్నారు. ఈవిఎం గోడౌన్ వద్ద ఎన్నికల కమిషన్ నిబంధనలను తుచ తప్పకుండా పాటించాలన్నారు. ఈవిఎంల సూపర్వైజర్, బెల్ ఇంజనీర్ మినహా మరెవ్వరినీ సెల్ ఫోన్ తో లోపలికి అనుమతించ వద్దన్నారు.ఏ అధికారి సెల్ ఫోన్ తో ఈవిఎం గోడౌన్ లోకి ప్రవేశించ కూడదనే నిబంధన వుండటం తో ముందుగా కలెక్టర్ తన సెల్ ఫోనును అక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్ లో అప్పగించి , రిజిస్టర్ లో సంతకం చేసి, తనిఖీ అనంతరం ఈవీఎం గోడౌన్‌లోకి వెళ్లి పరిశీలించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఈవిఎంల పర్యవేక్షణ అధికారి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలతో మోడీ సర్కార్ రాజకీయం

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మస్తాన్ షరీఫ్



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అఖిల భారత విద్యార్థి సమాఖ్య కోవూరు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ హాజరై ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ విద్యార్థుల పేరిట ఫాసిస్ట్ రాజకీయాలు చేస్తున్నారని అందులో భాగంగానే ఇండియా స్థానంలో భారత్ ఎన్సీఈఆర్టీ పుస్తకాల్లో ఇండియా పేరును భారత్ భర్తీ చేస్తున్నట్లు తెలిపింది అని కొన్నినెలల క్రితమే దీనిని ప్రతిపాదించగా తాజాగా ప్యానెల్ ఇందుకు ఆమోదం తెలిపిందన్నారు, ప్యానెల్ సభ్యుడు సీఐ ఐజాక్ కొత్త ఎన్సీఈఆర్టీ పుస్తకాల్లో ఈ మార్పు ఉంటుందన్నారు. అదేవిధంగాఇటీవల జీ20 సదస్సులో ఇండియాను భారత్, 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'ను.ప్రెసిడెంట్ ఆఫ్ భారత్'గా పేర్కొనడం ఇలాంటి అంశాలు బిజేపి ఫాసిస్టు నియంత విధానాలకు అద్దం పడుతున్నాయి అన్నారు.దేశంలో విద్యార్థులకు పుస్తకాలపై పేర్లు మార్చడం కాదు శాస్త్రీయ విద్యా విజ్ఞాన అందించాలని, ఎన్సీఈఆర్టీ ,ఎస్సీఆర్టీ, యుజిసి,ఎంసిఐ సంస్థల్లో రాజకీయ రాబందులు తరబడి విద్యా వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్నారని కావున శాస్త్రీయ విజ్ఞానం కోసం అఖిల భారత విద్యార్థి సమాఖ్య పోరాటం చేస్తుందన్నారు, ఈకార్యక్రమంలో జిల్లాఅధ్యక్షుడు పవన్ కిషోర్ నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేష్ నాయకులు లోకేష్, మహేష్, ధనుష్, ప్రణదీప్, పాల్గొన్నారు.

చంద్రగ్రహణం ప్రభావంతో జొన్నవాడ ఆలయం మూత

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షిస్తాయి అమ్మవార్ల ఆలయం చంద్రగ్రహణం సందర్భంగా శనివారం మధ్యాహ్నం 01.00 లకు జొన్నవాడ క్షేత్రంలో వెలసినయున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షి తాయి దేవస్థానంలో ఆలయ అర్చకులు శ్రీవార్ల దర్శనం నిలిపివేసి ఆలయం తలుపులు శాస్త్రోక్తంగా మూసివేశారు. గ్రహణం అనంతరం ఆదివారం ఉదయం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ, శ్రీవార్లకు నిత్య కైంకర్యాలు నిర్వహించి ఉదయం 07.00 ల నుండి భక్తులకు శ్రీవార్లదర్శనం కల్పించనున్నారు.

నూతనవధూవరులకుమంగళసూత్రాల బహుకరణ

విశాలాంధ్ర-బిట్రగుంట: కావలినియోజకవర్గంలోవివాహాలుచేసుకుంటున్ననూతన వధూవరులకు పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్ తరపున పసుపులేటి సుధాకర్ సోదరుడుపసుపులేటివెంకటేశ్వర్లు వధూవరులను ఆశీర్వదిస్తూమంగళసూత్రాలుబహూకరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగాశనివారం బోగోలుమండలం కోళ్లదిన్నెలో వివాహం జరుపుకుంటున్న పందిపట్లవినోద్, హేమలకుమంగళ సూత్రాన్నిఅందజేశాడు ఆయనవెంటపసుపులేటి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులుతదితరులున్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి



విశాలాంధ్రబ్యూరో నెల్లూరు : వాల్మీకి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లాయస్పి డా.కె.తిరుమలేశ్వరరెడ్డి మాట్లాడుతూ రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పెంపొందించుకోవాలి.రామాయణాన్ని రచించిన గొప్ప వ్యక్తి వాల్మీకి అని ప్రశంసించారు.గుణాలే ప్రధానం. కులమతాలు కాదన్నారు. ఆధునిక సమాజంలో మనం ఉపయోగించే ప్రసార కౌశలాలు, కార్యనిర్వహణ కౌశలాలు, ప్రశాసనం, నగర, గ్రామీణ నిర్మాణ యోజన, సార్థకమైన వ్యూహరచనా నిర్మాణం, ఆంతరిక రక్షణా పద్ధతి, యుద్ధ వ్యూహరచన మొదలైనవాటికి రామాయణ రచన నిధి వంటిదన్నారు.కవివాల్మీకి మహర్షి అడుగుజాడల్లో అందరూ నడవాలన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఉలవపాడు : ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో రామా యణాన్ని సంస్కృతంలో రచించి ఆది కవిగా అవతరించిన మహాముని స్వర్గీయ వాల్మీ కి మహర్షి 152 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. నేటి తరానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్రపై అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని,ఆ మహనీయుని రచనలు స్ఫూర్తిదాయకమని గ్రంథ పాలకుడు డి.కోటేశ్వరరావు అన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం.. ఇదే జగనన్న సంకల్పం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్:ఆరోగ్యమే మహాభాగ్యము అనే సంకల్పంతో ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదర్శప్రాయుడని జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ అన్నారు. స్థానిక ఉప్పు చెరువు సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నూతనంగా ప్రారంభించిన అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి ప్రతి క్యాంపును పర్యవేక్షణ చేస్తున్నారు. నిపుణులైన వైద్యులతో వ్యాది నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అవసరం అయ్యిన చికిత్సలు చేయిస్తున్నారు ఉచితంగా మందులు పంపిణీ చేయిస్తున్నారు అని అన్నారు. కందుకూరు మున్సిపాలిటీ మేనేజర్ చంద్రమోహన్ అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, బి ఎల్ ఓ కార్తీక్ సచివాలయం ఇన్ ఛార్జ్ అడ్మిన్ అమరేశ్వర రెడ్డి జనార్ధన స్వామి ఆలయం ఛైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం సచివాలయం కన్వీనర్లు పెయ్యల రమణయ్య పి.పరిశుద్ధరావు షేక్ మస్తాన్ వలీ చనమాల కోటేశ్వరరావు గృహ సారథులు బిరుదులు సంధ్యారాణి జగన్నాథం కుమార్ సంగా నరశింహం పార్టీ నాయకులు ఎడ్ల.మాధవ రెడ్డి దేవదాసు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-రాపూరు : పోలీసు అమం వీరుల సంస్మరణ దినో త్సవం సందర్భంగా రాపూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మలి శెట్టి సుబ్ర మణ్యం,ఎస్ఐమాల్యాద్రి ,ఎఎస్ఐ వేంకటే శ్వరావు ప్రత్యక్ష పర్యవేక్షణలో పోలీస్టేషన్ ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 58 యూనిట్ల రక్తం సేక రించినట్లు సిఐ ఎం. సుబ్రమణ్యం తెలియ జేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా ఎస్పి తిరుమలేశ్వర రెడ్డి, ఆ త్మకూరు డిఎస్పి కోటిరెడ్డి అదె శాను సారం,గూడూరుప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి పర్వేక్ష ణలో రాపూరు ప్రభుత్వవైద్యా ధి కారి డాక్టర్ సరస్వతి,బ్లడ్ స్టో రేజ్ వైద్యాధికారి డాక్టర్ రేష్మా సుల్తాన్,హెడ్ నర్స్ దుర్గాభవా ని, ఎం.బాగ్యలక్ష్మీ అద్వార్యాన, గూడూరు పిహెచ్ సి సిబ్బంధి బ్లడ్ బ్యాంక్ సంబందించిమౌలా లి,సురేష్,సుజీత్ భార్గవ్ లతో రక్తం దాన శిబిరం నిర్వహించామన్నారు. మాతో సహకరించిన రాపూరు ప్రైవేటు వైద్యులు డాక్టర్ కందుకూరు మస్తాన్‌బాబు, కోస్టల్ వెస్ట్ మేనేజిమెంట్ ప్రాజెక్టు మేనేజర్ అశోక్, హె చ్ ఆర్ మేనేజర్ అమర్నాథ్ రెడ్డి షాది మంజీర్ చెర్మన్ గౌస్ పీర్, రాపూరు మండల వైఎస్ఆర్ సి పి నాయకులు కొప్పల లీలా మోహన్ రెడ్డి,ఏపి ఎంఆర్పిఎస్ అధికార ప్రతినిధి కొండాపురం వేంకటేశ్వర్లు, ఎంఆర్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవింద రంగయ్య, జన సేన వెంకటగిరి నియే జకవర్గ మండల మహిళా అధ్య క్షురాలు కొండాపురం కస్తూరి, పాత్రికేయులు,సహకరించారు. 58 యునిట్ల రక్తాన్ని సేకరించామన్నారు.

బొజ్జనపల్లిలో ఇంటింటా వైద్యం

విశాలాంధ్ర-రాపూరు:ఇంటింటా వైద్యం ఇంటి వద్దకే డాక్టర్ జగ నన్నా అరోగ్య సురక్షా కార్యక్ర మమురాపూరు మండలం లోని బొజ్జన పల్లిసచివాలయం పరిధి లో శనివారం ఎంపీడీవో అప్పా జీ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిలుగా రాపూ రు వైఎ స్ ఆర్ సిపి మండల అధ్యక్షు లు పాపకను దయాకర్ రెడ్డి, మండల జెసిఎస్ ఇంచార్జీ లక్ష్మీ నారాయణ రెడ్డిల ప్రత్యక్ష పర్య వేక్షణలోసాగింది. వెపినాపి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారి డాక్టర్ సూర్యదర్మేంద్ర మాట్లా డుతు పేషెంట్లను ప్రత్యే కంగా స్పెషలిస్ట్ ద్వారా పరీక్షించామన్నారు. డాక్టర్ సూర్య ధర్మేంద్ర, దయాకర్ రెడ్డి,ఎం పి డి ఓ అప్పాజీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ జిలాని బాష మండల వైఎస్ఆర్ సిపి నాయ కులు సర్పంచ్ నాగభూషణం రెడ్డి,మాజీ సర్పంచ్ పోలయ్య నాయకులు,వైద్యా ధికారి డాక్ట ర్ సూర్యద ర్మేంద్ర, డాక్టర్లు డాక్టర్ చంద్రారెడ్డి, డాక్టర్ నర్మదా, డాక్టర్ అంజలీ,వైద్య ఆరో గ్యసూపర్వైజర్స్,ఆరోగ్యశ్రీ సి బ్బంది, ఏఎన్ఎంలు,104 సి బ్బంది, అంగన్వాడి సిబ్బంది,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదతరులు పాల్గొన్నారు.

పేదవాడి ఆరోగ్యమే సురక్ష లక్ష్యం

విశాలాంధ్ర-ముత్తుకూరు :పేదవాడి ఆరోగ్య సంరక్షణ జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని ఎంపీపీ గండవరపు సుగుణ, స్థానిక వైసిపి యువజన నాయకుడు విక్రమ్ రెడ్డి లు తెలి పారు. శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మండలంలోని దొరువుల పాలెం సచివాలయంలో జరిగింది. విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ తమ పంచాయతీలు మం త్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మౌలిక సదు పాయాలను పూర్తిస్థాయిలో చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ కుమార్, సర్పంచ్మిదూరు సునందమ్మ, ఎంపీటీసీ సభ్యులు దార శోభ, డిడిఓ ప్రసాద్, ఈపూరు పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర, మాజీ సర్పంచ్ ఇననాక చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు దువ్వూరు గోపాల్ రెడ్డి, సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నాసిన సుబ్రహ్మణ్యం, దారా సుబ్రహ్మణ్యం, ఈపూరు పంచాయతీ నాయకులు అనంతరాజు వేణుగోపాలరావు, నెల్రంబాక నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ వీర రాఘవయ్య, వైద్యులుచందన ప్రియ, హెచ్ ఈ ఓ శాస్త్రి, ఏఎన్ఎం పద్మావతి,తదితరులు పాల్గొన్నారు.

అస్తమించిన ఉపాధ్యాయ ఆణిముత్యం



విశాలాంధ్ర-మర్రిపాడు :మండల కేంద్రంలోని బాలుపల్లి గ్రామాలలో దాదాపు 30 సంవత్సరాలు పైగా ఉపాధ్యాయుడిగా పనిచేసి, ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్ది,మర్రిపాడు గ్రామ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసి,ఉపాధ్యాయ సంఘ నాయకుడిగా ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన వెంకటసుబ్బయ్య మరణించారు. మర్రిపాడు గ్రామంలో వెంకట సుబ్బయ్య లీలావతమ్మ దంపతులు ఉత్తమ ఉపాధ్యాయులుగా,ఆదర్శ దంపతులుగా,మంచికీ,మానవత్వానికి,ఉన్నత విలువలకు మారు పేరుగా అందరికీ సుపరిచితులు.మర్రిపాడు గ్రామంలో విద్యాభివృద్ధికి పునాది వేసింది ఈ దంపతులే అన్నది నగ్నసత్యం. గ్రామస్తులతో సత్సంబంధాలు కలిగి విద్యాభివృద్ధితో పాటు సమాజాన్ని చైతన్య పరచడంలో కూడా వారు తమవంతు పాత్ర పోషించారు.వారి మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ విశ్రాంత ఉపాధ్యాయులు కలిశెట్టి వెంకట రమణయ్య మాట్లాడుతూ వారు వృత్తినే దైవంగా భావించే వారనీ,ఎంతో నిబద్ధతతో అంకితభావంతో విద్యాబోధన చేసేవారని,యూటీఎఫ్ నాయకుడిగా ఉపాధ్యాయుల సంక్షేమానికి వారు చేసిన సేవలు అమోఘమైనవని ఘనంగా కొనియాడారు.యుటిఎఫ్ నాయకులు సుబ్బరాయుడు, నాయబ్, మోహన్ ప్రసాద్ తదితరులు వారి మృతి పట్ల సంతాపం తెలియజేశారు.

ఘనంగా నివేదిత జయంతి వేడుక

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ:సోదరి నివేదిత జయంతిని పురస్కరించుకుని నెల్లూరు జిల్లా సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో సోదరి నివేదిత జయంతిని శనివారం ఘనం గా నిర్వహించారు. స్థానిక రెడ్ క్రాస్ సమీపం లోని చెంగళ రాయ శ్రేష్టి మున్సిపల్ పాఠశాలలో నివేదిత జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరవింద్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సామాజిక శ్రేయస్సు కోసం కృషి చేసిన వారి ప్రతిభను గుర్తించవలసిన అవశ్యకత ఎంతో ఉందని అన్నారు. తొలుత సోదరి నివేదితకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సుంకు చంగలరాయ శ్రేష్టి మనుమడు రామ్మోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరవింద్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థినులు, రమాదేవి, ఏ. జయప్రకాష్, రాజేంద్ర, రామకృష్ణ, నవీద్, వాసు, గోళ్ళ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి రచనలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-మర్రిపాడు :పొంగూరు బీసీ కాలనీలో వాల్మీకి మహర్షి 152వ జయంతి వేడుకలను వాల్మీకి బోయ కుటుంబ సభ్యులు శనివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా వాల్మీకి చిత్ర పటానికి పూల మాలవేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమహా గ్రంథం రామాయణాన్ని సంస్కృతంలో రచించిన వాల్మీకి మహర్షి ఆదికవి గా అవతరించారన్నారు. ఆ మహనీయుని రచనలు స్ఫూర్తిదాయకమని చిరస్మరియులని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రారంభించిన రోజునుంచీ ప్రతిభా వంతులైన కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు, చిత్ర బృందంఅచంచలమైన అంకితభావంతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టడంలో జీతెలుగు తిరుగులేని ఎదుగుదల కొనసాగుతోంది. ప్రతి ష్ఠాత్మక జీ తెలుగు కుటుంబఅవార్డులను ప్రదానం చేయడం ద్వారా అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని నటీనటులనుప్రోత్సహిస్తుంది. ప్రతి ఏటా వైభవంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈసం వత్సరం మరింత ఘనంగా జరిగింది.జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2023 వెండితెర,బుల్లితెర తారల తళుకులుతోఅత్యంత వైభవంగా సాగిన కుటుంబంఅవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమ మొదటి భాగం అక్టోబర్ 29సాయంత్రం 6గంటలకు ప్రారంభం కానుంది.అద్భుతమైన ప్రదర్శన లతో వినోదంగా సాగే ఈ కార్యక్రమంలో మీఅభిమాన నటులు ఏఅవార్డు గెలుచుకున్నారో తెలుసుకోవాలంటే మిస్ అవకుండా చూడాల్సిందే. అంగరంగ వైభవంగా సాగిన కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్రవి-శ్యామలవ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈకార్యక్రమంలోపుట్టింటివెలుగు, ఆత్మీయపురస్కారం,అవార్డు విజేతలు,

విజేతలకు అవార్డులు అందజేయడానికి విచ్చేసిన ప్రముఖులతో కార్య క్రమం వైభవంగా జరిగింది.ప్రఖ్యాత తారల మంత్రముగ్ధులయ్యే నృత్య ప్రదర్శనలుప్రేక్షకులనుకచ్చితంగా అలరిస్తాయి.ఘనంగా జరిగిన వేడుకల్లో,టెలివిజన్సూపర్స్టార్ నిరుపమ్ పరిటాల అదిరిపోయే గిఫ్ట్ అందు కున్నారు. ఇక,హృదయాలను హత్తుకునే ఈప్రదర్శనలతో ఈ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది.

చంద్రబాబు విడుదలకోసం షేక్ రఫీ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఖండిస్తూ చంద్రబాబు పూర్తి ఆరోగ్యంతో ఉండాలని నిజం గెలవాలని అతనికి వేసిన సంకెళ్లు పటా పంచలయి కడిగిన ముత్యంలా పూర్తి ఆరోగ్యంతో నిర్దోషిగా బయటికి రావాలని ఏఎస్ పేట నాయబ్ రసూల్ దర్గా యందు మైనార్టీ సెల్ నాయకులు షేక్ రఫీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుని జైల్లో వేసి 50 రోజులు అయినా నిజాయితీ గెలవాలి నిజం గెలవాలి అని దృఢ సంకల్పంతో పోరాటం చేస్తున్నారు అని, ఆ పోరాటంలో చంద్రబాబు పూర్తి నిర్దోషిగా బయటికి రావాలని ప్రార్ధించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని, 73 ఏళ్ల నిజాయితీకి నిలువుటద్దం అయినా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి అరాచక ఆనందం పొందుతున్న ముఖ్యమంత్రికి 2024లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సంసిద్ధమై ఉన్నారన్నారు. ముఖ్యంగా ముస్లిం సోదరు లందరూ వారికి జరుగుతున్న అన్యాయాన్ని పూర్తిగా గమనిస్తున్నారని, వారికి గత ప్రభుత్వములో వస్తున్న పథకాలన్నీ ప్రస్తుత జగన్ ప్రభుత్వం నిలిపివేయడం జరిగిందని దీనికి రాబోయే ఎన్నికల్లో తమ ఓట్ల ద్వారా జగన్‌కు బుద్ధి చెప్పేందుకు ఎదురు చూస్తున్నామన్నారు.

చంద్రబాబు విడుదల కావాలంటూ

రాముల వారి గుడిలో నూటొక్క టెంకాయలు కొట్టి మొక్కులు

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో టిడిపి నాయకులు పచ్చ పెంచలనాయుడు ఆధ్వర్యంలో, ఉదయగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నాయకులు బొల్లినేని వెంకట రామారావు ముఖ్య అతిథిగా గ్రామ రాముల వారి దేవాలయంలో నూట ఒక్క టెంకాయలు కొట్టి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా బొల్లినేని వెంకట రామారావు మాట్లాడుతూ రాజకీయంగానే చంద్రబాబు నాయుడు అరెస్ట్ జరిగిందని, 37వ పేరు ఉన్న చంద్రబాబు నాయుడుని మాత్రమే అరెస్టు చేయడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. 36 మందిని వదిలేసి 37వ వ్యక్తిని అరెస్టు చేయడం దారుణం అన్నారు. 14 సంవత్స రాలు ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్ర బాబు నాయుడును, రాజకీయంగా ఎదుర్కోలేకనే జైలులో పెట్టారన్నారు. ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వికాస్ హరికృష్ణ మాట్లా డుతూ కావలిలో ఆర్టీసీ డ్రైవర్ పై జరిగిన దాడి అమానుషమన్నారు. పచ్చ పెంచలనాయుడు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం బొల్లినేని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే అభివృద్ధి చెందిందని, ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. బట్టలు నొక్కడమే తప్ప ఎక్కడ అభివృద్ధి జరిగిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి ,మునగాల తిరుమలరెడ్డి, కంచర్ల వినోద్ నాయుడు, మద్దూరు శ్రీనివాసులు రెడ్డి, వంటేరు జయచంద్ర రెడ్డి, మహిళా నేతలు పచ్చ మనీషా చౌదరి, గొట్టిపాటి మనోరమ, పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం..అధికారులు, వైద్యులను అభినందించిన అలీ అహ్మద్

విశాలాంధ్ర- వరికుంటపాడు : పేద కుటుంబాల కు అనారోగ్య సమస్యలు ఉండకూడదని కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన జగనన్న ఆరోగ్య సురక్ష ను విజయవంతం చేశారు. పామూరు మండలంలోని 11 సచివాలయాల్లో సెప్టెంబరు 30 నుంచి అక్టోబరు 27 వరకు నిర్వి రామంగా కృషి చేశారు. ప్రభుత్వ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, రెవెన్యూ అధికారులు ,సిబ్బంది, ఎంపీడీవో , కార్యాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బందినీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ పదవుల్లో ఉన్న నాయకులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు ఉదయగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ అలీ అహ్మద్, తెలిపినట్లు వైసిపి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేశారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకందేలా..

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలౌతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రజలకు సమగ్రంగా అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. శనివారం మధ్యాహ్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, హౌసింగ్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జాతీయ రహదారులు, రైల్వే శాఖల ద్వారా వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో అమలు జరుగుతున్న తీరు, వాటి ప్రగతిని కమిటి సమీక్షించింది.తొలుత చేపట్టిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా అమలు జరుగుచున్న దీన్ దయాళ్ అంతోదయ యోజన, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామ్ కౌసల్ యోజనా, నేషనల్ సోషల్ అస్సిస్టెన్స్ ప్రోగ్రాం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను సమీక్షిస్తూ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామ్ కౌసల్ యోజనా, యువత స్వయం శక్తిగా ఎదిగేందుకు, వారికి ఉపాధి అవకాశాలు మెరుగు పడేందుకు చేపడుతున్న నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖల ద్వారా అమలు జరుగుచున్న డా. వై.ఎస్.ఆర్ ఫ్రీ క్రాప్ ఇన్సూరెన్స్, పిఎం కిసాన్, యాంత్రీకరణ, కిసాన్ డ్రోన్ శిక్షణ, హెల్త్ సాయిల్ టెస్టింగ్ తదితర కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ మంచి గిట్టుబా ధరలు అందేలా వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన గ్రామీణ మరియు ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన అర్బన్ కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, అలాగే లబ్ధిదారులకు సంబంధించిన పే మెంట్స్ సకాలంలోయి చెల్లించేల చూడాలని పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, హౌసింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద అమలు జరుగుచున్న పనులు పారదర్శకంగా, పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని డ్వామా పిడి ని ఆదేశించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి పౌష్టికాహార కార్యక్రమాల ద్వారా మహిళలు, శిశువుల్లో రక్తహీనత నివారణపై ప్రత్యేక కృషిని కేంద్రీకరించాలని ఎంపి కోరారు. జాతీయ రహదారులకు సంబంధించి ఎక్కువగా యాక్సిడెంట్స్ జరుగుచున్న బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ఆ ప్రదేశాల్లో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టేలా ప్రతిపాదనలు పంపాలని, ముఖ్యంగా నెల్లుగు నగరం పరిధిలోని చింతారెడ్డి పాలెం వద్ద జాతీయ రహదారి వద్ద ఎక్కువ సంఖ్యలో యాక్సిడెంట్స్ జరుగుచున్నవని, ఈ ప్రాంతంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతగా చేపట్టిన అన్ని కార్యక్రమాలను అధికారులు సమర్థవంతంగా అమలు చేసి, లక్ష్యిత ప్రయోజనాలు ప్రజలకు సమగ్రంగా చేరేలా చూడాలని ఎంపి కోరారు.జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ మాట్లాడుతూ, ఈ సమావేశంలో గౌరవ శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు చర్చించిన సమస్యలను పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. శాసన మండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఈ.ఎస్.సి ల్లో నిరుద్యోగ యువతకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయడంతో పాటు వారికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కిల్ హబ్స్ నందు శిక్షణ పొందే యువతకు అవసరమైన టాబ్స్ వంటి మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాటశాలల్లో ఏర్పాటుచేసిన ఆర్.ఓ సిస్టమ్ లు చాలా వరకు పనిచేయడం లేదని వాటిని త్వరగా మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన, విద్యా శాఖ అధికారును కోరారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఆయాల నుండి అంగన్వాడీ వర్కర్స్ గా పదోన్నతి కల్పించడంలో ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులను కోరారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద జరుగుచున్న పనులపై సంబంధిత అధికారులు పర్యవేక్షించడం తో పాటు అందరికీ పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. కందుకూరు శాసన సభ్యులు మనుగుంట మహిధర్ రెడ్డి మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో రైతులకు అవసరమైన సలహాలు సూచనలతో పాటు పండించిన పంటకు మంచి గిట్టుబాటు ధర కలిగేలా మార్కెటింగ్ సదుపాయాలపై వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం వుందన్నారు. అలాగే జిల్లాలో మెట్ట ప్రాంతంలో ఉద్యాన పంటను పెద్ద ఎత్తున ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవడంతో పాటు సేంద్రీయ పద్ధతిలో సాగు చేసే రైతులకు రాయితీలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జాతీయ రహదారులకు సంబంధించి ఉలవపాడు, తెట్టు వద్ద నున్న బ్లాక్ స్పాట్స్ వద్ద అవసరమైన ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు చేపట్టాల్సిన అవసరం వుందని ఆయన అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది.ఈ సమావేశంలో జడ్పి చైర్మన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్, సిఈఓ చిరంజీవి, డి.ఆర్.డి.ఏ, డ్వామా, హౌసింగ్, పిడి లు సాంబశివా రెడ్డి, వెంకట్రావు, నాగరాజు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్ రాజు, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బారెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రూ.1.60 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని 13వ సింహపురి హాస్పిటల్ సమీపంలోని బలిజపాళెంలో రూ.90 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రైమరీ స్కూల్ భవనాలను, అలాగే పాత మిట్ట పాళెంలో రూ.70 లక్షలతో నిర్మించిన పార్కును నగర శాసనసభ్యులు డా. పి.అనీల్‌కుమార్ ప్రారంభించారు. స్థానిక డివిజన్‌లోని యలమవారిదిన్నె, పాత మిట్టపాళెం, బలిజపాళెం ప్రాంతాలలో ఇప్పటికే రూ.2 కోట్లకు పైగా పార్కులను, అలాగే స్కూల్స్, అర్బన్ హెల్త్ సెంటర్లు, అభివృద్ధి చేసి, సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, వైఎస్ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముత్తుకూరు రోడ్డు కూడలి అభివృద్ధికి ప్రణాళికలు

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ :నగర పాలక సంస్థ పరిధిలోని ముత్తుకూరు రోడ్డు కూ డలిలో వివిధ అభివృద్ధి పనులకు నూతన ప్రణా ళికలను రూపొందిం చాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రాంతంలో శనివారం ఉదయం ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగం అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. కూడలిలో మార్గాలను నిర్దేశించే సూచి కలతో పాటు డివైడర్లను ఏర్పాటు చేసి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. అనంతరం స్థానిక కె.వి.ఆర్ పెట్రోల్ బంక్ కూడలి సమీపంలోని ఖాళీ స్థలంలో ఉన్న మట్టిని తొలగించి, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం సంజయ్, శానిటేషన్ విభాగం డాక్టర్ వెంకట రమణ, టౌన్ ప్లానింగ్ విభాగం దేవీ కుమారి, ప్రదీప్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ అందలేదని యాచవరం గ్రామస్తుల నిరసన

విశాలాంధ్ర -మనుబోలు : గత కొద్ది నెలలుగా సమయానికి రేషన్ బియ్యం అందడం లేదని మనుబోలు మండలం యాచవరం గ్రామస్తులు శనివారం తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో బాధితులు మాట్లాడుతూ యాచవరం గ్రామంలో ప్రతినెల 25వ తేదీ పైన రేషన్ బియ్యం ఇస్తున్నారని కూలి పనులు లేక తాము అల్లాడు తున్నా మని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బియ్యం తప్ప చక్కెర పప్పు లాంటివి ఇవ్వడం లేదని పేర్కొన్నారు ముసలి ముతక రేషన్ బియ్యం మీదనే ఆధారపడి బతికే వాళ్ళు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు తాసిల్దార్ కు తమ సమస్య తెలిపామని ఆయన రెండు నెలల బియ్యం రేపు నెలలో ఇస్తామని చెప్పారని పేర్కొన్నారు రెండు నెలల బియ్యం ఒకేసారి ఇస్తే తమ జీవనం ఎలా గడవాలని అన్నారు తమకు సకలానికి రేషన్ బియ్యం ఇవ్వకపోతే కలెక్టర్ ను ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ నిరసన కార్య క్రమంలో సుమారు 50 మంది బాధితులు పాల్గొనడం విశేషం.

అంకమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించిన ఈఈ సతీష్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్:కందుకూరు అంకమ్మ తల్లి ఆలయం ముందు భాగంలో నూతనంగా నిర్మించబోయే అనివేటి మండప స్థలాన్ని, ఆలయం చుట్టూ నిర్మించబోయే షాపింగ్ కాంప్లెక్స్ స్థలాన్ని శనివారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఈఈ సతీష్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా సతీష్ మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో నిర్మించబోయే అనివేటి మం డపం, షాపింగ్ కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించారు,ఆలయ శిల్పి శ్రీని వాస్‌కు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు తగు సూచనలు సలహాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ,ధర్మాదాయ శాఖ డిఈ జనార్ధన్, ఏఈ మురళి, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

విశాలాంధ్ర-లింగసముద్రం: వీర రాఘవని కోట సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 435 మంది వివిధ రకములైన వ్యాధులతో బాధపడు వారికి పరీక్షించి వారికి తగిన మందులు అందజేశారు. వారిలో 13 మందిని వివిధ కారణాలతో పై హాస్పిటల్స్‌కు రెఫర్ చేశారు. 74 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 43 మందికి కంటి అద్దములకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సిబ్బందికి స్థానిక సర్పంచి వైద్య శిబిరానికి విచ్చేసిన ప్రజలకు భోజన వసతి సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం ఎంపీడీవో శేషు బాబు ఎమ్మార్వో ప్రసాద్, స్థానిక ఎంపీటీసీ స్థానిక గ్రామ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు పర్యవేక్షకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది హాజరై విజయవంతం చేశారు.

ఆర్.టీ.సి. 50 కేజీల వరకు డోర్ డెలివరీ సదుపాయం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : స్థానిక ఆర్.టి.సిలో 50 కేజీ ల వరకు వస్తువులను డోర్ డెలివరీ చేసే సదుపాయంను కల్పించడం జరిగిందని, ఈ ప్రయాణికులు, వ్యాపారవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కందుకూరు ఆర్టిసి డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 50 కేజీల వరకు మనం బుకింగ్ పాయింట్ల వద్దకు వెళ్లి డెలివరీ తీసుకుంటున్నారని, అలాంటి అవసరం లేకుండా ఇకపై నేరుగా ఇంటివద్దకే డోర్ డెలివరీ చేసే అవకాశం ఆర్టీసీ అందిస్తున్నారు. మన వస్తువుకు పూర్తి బాధ్యత భద్రతను కల్పిస్తూ ఆర్టీసీ వారు సురక్షితంగా డోర్ డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. బుకింగ్ సమయం నుండి డెలివరీ వరకు మన వస్తువు యొక్క పూర్తి ట్రాకింగ్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చి, మన వస్తువును మనకి అందించే వరకు సరుకునికు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నారు.